వయసులో తనకన్నా
పెద్దదైన ఆమె
కోరరాని కోరిక
కోరితే అతనేం చేసాడు?

గంటి
వెంకట
రమణ
కథ

# "ఏడవకమ్మా ఏడవకు"

జనం రద్దీతో, కళకళలాడే బెలూన్లు రంగు కాగితాల సుస్వాగతాలతో హరివిల్లు విరిసినట్లుగా వుంది ఆ ప్రదేశం అంతా. జనవరిలో ప్రారంభం అయ్యే ఎగ్జిబిషన్‌కోసం ఎన్నో రోజుల్నుంచి ఎదురు చూస్తూంటారు ప్రజలు.

ఒక్కో వైపు ఒక్కో గేటు ఒక్కో గేటుకి ఒక్కో అలంకరణ నిత్యం జరిగే పెళ్ళికోలాహలంలా సందడిగా వుంటుంది. ప్రతి గేటుకీ నాలుగు ఫర్లాంగుల దూరంవరకూ రకరకాల అమ్మకాలు జరుగుతుంటాయి. అక్కడ దొరకని వస్తువు వుండదు. కానీ లోపలకి వెళ్ళి దుకాణాల్ని చూడడంలో వున్న ఆనందం బయట కనిపించదు.

టికెట్ తీసుకుని లోపలికి దారితీసింది భానుమతి. ముందు ఎడంవైపు నుంచి ప్రారంభించి తిరిగి కుడివైపుకి చేరి గేటువైపు 'బయటికి' అనే దారి వరకూ రావడం ఆమెకి చిన్నప్పటినుంచీ తెలుసు.

చిన్నప్పుడైతే తల్లీతండ్రీ కుటుంబ సభ్యులూ వుండేవాళ్ళు. ఇప్పుడు వాళ్ళంతా వెళ్ళిపోయారు. తను ఒంటరిగా మిగిలింది.

ఒంటరితనం అనే చీకట్లోంచి పెకిలించుకుని పైకి వచ్చేయాలనే తపన ఆమెని నిత్యం రంపంతో కోసినట్లు చేస్తూంటుంది.

ఎగ్జిబిషన్ చూడాలని ఏడాదికి ఓసారి వచ్చే వాళ్ళే ఎక్కువమంది కనిపిస్తారు.

భానుమతి ఈ నెలాపదిరోజులూ అటెండెన్స్ వేసుకోవాలని వచ్చేబుద్ధిమంతురాలైన విద్యార్థినిలా వస్తుంది.



ఆమె రావడం ఒంటరిగానే వస్తుంది.

దేన్నీ లెక్కచేయదు.

చీకటంటే భయంలేదు ఆమెకి.

ఒంటరిగా ప్రయాణం చేయడం ఆమెకి అలవాటైపోయింది. ఒంటరితనాన్ని మించిన భయం అంటూ ఏదో వుంటుందని ఆమె అనుకోదు.

ఒక్కో షాపు ముందు నిలుచుని చూసివ

వన్నీ బేరం ఆడుతుంది. ఏదీ కొనదు. జీతం అందుకోగానే కావలసినవీ, అఖ్కర్లేనివీ, వున్నవీ, లేనివీ అన్నీ కొనేసి మిగిలినవి బాంకులో తన ఖాతాలో జమకడుతుంది.

బాంక్ బాలన్స్ విపరీతంగా పెరిగిపోతో ంది.

'పోనీ నీకు తోడుగా మీ అక్క పిల్లల్నెవరినైనా తెచ్చుకోకూడదా భానూ! అని అడిగింది _ కాలేగ్ అంతకుమించిన ప్రాణస్నేహితురాలైన భవాని.

తేలికగా నవ్వేసింది భానుమతి—

'అలా నవ్వకు. విషాదం అంతా మూటగ ట్టి చూపిస్తున్నట్లు. నేను చెప్పిన దాంట్లో తప్పేముందీ! కసురుకుంది భవాని.

భానుమతి మరోసారి అల్లరిగా చిన్నగా నవ్వి ''నీకీ సామెత తెలుసా... మోటుగా వుంటుందేమో... అయినా ఫరవాలేదు పెం చుకున్నవాడు కొడుకూ, వుంచుకున్నవాడు మొగుడూ కాలేరు. అందుకు... అందుకే నేను ఎవర్నీ చేరదీయడంలేదు అంది.

భవాని ఆలోచించి భయపడుతున్నట్లు అంది! నువ్వేమీ అనుకోనంటే నేనోమాట చెప్పనా!''

'చెప్పు! కుర్చీలో వెనక్కి చేరగిలబడి అడిగింది.

'మా పెద్దమామగారి రెండో కొడుకు ఎమ్.బిబిఎస్ చదివి దుబాయ్ లో వుంటున్నా డు. రెండుచేతులా సంపాదిస్తున్నాడు. ఈ మధ్యే భార్యపోయింది. అతనికి పెళ్ళిచేయా లనుకుంటున్నారు...

'నీ సంగతి చెప్పనా భానూ. నువ్వు అతన్ని చూడలేదుగానీ యాభై ఏళ్ళవాడిలా అసలు కనిపించడు.

భానుమతి ఆమె వైపు దీర్ఘంగా చూసిం ది.

అల్చిప్పల్లాంటి ఆమె కళ్ళనిండా నీళ్ళు చేరుకున్నాయి. ఆ నీళ్ళలో చేపలు కొట్టుకుం టున్నట్లు మిలమిలా మెరుస్తున్నాయి ఆ కళ్ళు. అద్వితీయంగా కనిపిస్తున్న ఆ కళ్ళల్లో ఆకర్షణకి ఏ మగవాడూ ఎందుకు బందించ బడలేదో భవానికి అర్ధంకాలేదు.

డబ్బూ పలుకుబడీ ఈ రెండూ ఓ కన్య జీవితానికి కావలసిన ముఖ్య హంగులని ఆ క్షణంలో మరిచిపోయినట్లుంది. కొద్దిసేపు కూర్చుని వెళ్ళిపోబోతూంటే

'ఎగ్జిబిషన్ కి రాకూడదూ,' అని అడిగిం ది భానుమతి.

'పిల్లల్ని తీసుకుని చలిలోనే రాలేను బాబూ' అంది భవాని వెళ్ళిపోతూ.

అప్పుడింక ఆమెను అటు పంపించి యధావిధిగా భానుమతి ఇక్కడికి వచ్చింది. నడుస్తూంటే భవాని మాటలు గుర్తువచ్చా యి.

ఆమె కాళ్ళు రంగుల రాట్నం దగ్గర ఆగిపోయాయి. ఓ టికెట్ కొనుక్కుని వచ్చి క్యూలో నిలుచుంది.

పైకి వెళ్ళిన మనుషులు మెరుపు వేగం తో క్రిందికి వస్తున్నారు. రెప్పపాటులో స్వర్గం చేరుకుని తిరిగి భూమ్మీదకి విసిరేయ బడుతున్న 'ఫీలింగ్' వాళ్ళమొహాల్లో మె ర్క్యూరీ లైట్ల కాంతిలో స్పష్టంగా కనిపిస్తోంది

పది నిమిషాల్లో ఇద్దరేసి కలిసి ఒక్కో సీటునీ ఆక్రమించుకున్నారు.

కొంచెం వయసు కరిగిపోవడంవల్ల భాను

మతి ఓ యువకుడి పక్కన కూర్చోక తప్పలేదు.

విజానికి అతని పక్కన కూర్చుని వుంటే చూసే వాళ్ళు కూడా చెవులు కొరుక్కోరు.

అక్కపక్కన కూర్చున్న తమ్ముడిలా, పిన్నిపక్కన కొడుకులా కనిపిస్తున్నాడు.

రంగుల రాట్నం తిరగడం ప్రారంభం అయింది.

అతను విసిరేయబడినట్లు ఆమె భుజం మీద వాలిపోయి చప్పున తేరుకుని 'సారీ' అన్నాడు.

మెరుపు వేగంతో వేల కొద్దీ విద్యుత్తుని తాకినట్లు భానుమతి ఒళ్ళు ఝల్లుమంది. ఒక క్షణం మాట కూడారాలేదు. అతను ఈసారి ఆమె వైపు నవ్వుతూ చూశాడు.

అతని మొహంలో నవ్వే పెద్దసూదంటు రాయిలా మారిపోయి భానుమతి గుండె పొరల్ని తాకింది.

ఆ తాకిడికి తట్టుకోలేనట్లు అతన్నే చూస్తూ రెప్పవేయడం మరచిపోయింది ఆమె.

'నా పేరు వివేక్' అన్నాడు అతను.

వులిక్కిపడి 'ఓ... నైస్ టు మీట్ యూ' అంది.


అతను క్రిందకి దిగి ఆమెతో బయటివరకూ వచ్చాడు. అంత త్వరగా అతని పరిచయం వృద్ధిపొందినట్లయింది.

గేటు దాటి ఆటో మాట్లాడుతూంటే 'అప్పుడే వెళ్ళిపోతున్నారా మేడమ్' అని అడిగాడు.

భానుమతి కాళ్ళు నేలలో దిగబడిపైకి రానట్లు ఆగిపోయాయి. కూడదీసుకుంటున్నట్లు అంది' వెళ్ళాలి పోనీ నువ్వే ... మీరే రాకూడదూ!

అతనామె వైపు జాగ్రత్తగా చూస్తూ గొణుక్కుంటున్నట్లు 'వాటే వండర్‌ఫుల్ ఐస్ దె ఆర్; అన్నాడు.

భానుమతి కనురెప్పలు తటతటలాడాయి.



విప్పుకున్న విహంగం రెక్కల చప్పుడు లా అతన్ని తాకింది. అతనామెకి దగ్గరగా జరిగి 'పదండి' అన్నాడు.

అనుకోని యీ చిన్న స్నేహాన్నీ ఆమె నమ్మలేక పోతోంది. చాలా ఏళ్ళనుంచి ఆమె ఎందరి మధ్యో మెసులుకుంటోంది. ఆమె పని చేసే చోట ఎంతో మంది శాస్త్రవేత్తలూ, విజ్ఞాన ఖనులూ, స్ఫురద్రూపులూ వున్నారు.

ఎంతోమందితో ఎన్నో రకాలుగా ఆమె పరిచయాల్ని పెంచుకుంది. అయినా ఆమె మనసు పొరల్లో ఎక్కడో గిరిగీసుకున్న ఒంటరి తనపు పరిధి ఆ వ్యక్తుల్ని గీతదాటి లోపలికి రానీయలేదు.

అటువంటిది అరవై నిముషాలు కూడా వ్యవధిలేని యీ చిన్న పరిచయంలో అతన్ని తననుండి దూరంగా వుంచాలన్న భావాన్ని కూడా రానీయలేకపోతోంది.

ఆటోలో కూర్చుని జరిగి చోటు ఇచ్చింది.

అతను కూర్చున్నాడు.

ఆమె దారి చూపిస్తుంటే ఆటో ముందుకు సాగిపోతోంది. చలికాలం ప్రవేశించడం వల్ల ఆ చల్లని రాత్రిలో మరింత చల్లగా సోకే పిల్లతెమ్మెరలకు జతగా హుస్సేన్‌సాగర్ నీటి గాలులు తోడై ఆమెని వణికిస్తున్నాయి.

అని ఆమె తనకి తాను సర్దిచెప్పుకుంటోంది.

అసలు కారణం ఆమెకి తెలుసు.

రాజీపడలేని వ్యక్తిత్వం తాలూకు మొండి వైఖరి.

అతను... అఫ్టరాల్ క్రుస్సాసి అతని తో నాకేవిగా పని... బింకంగా పేర్చుకున్న వాక్యాలు.

అవి రెండోసారి రిపీట్ చేయగానే అవి ఎంతటి అసత్యపు మాటలపోగులో తెలిసి సిగ్గుపడేట్లు చేస్తున్నాయి. అయినా ఆమె ఓడిపోలేదు.

ఆమె ఓటమిని అంగీకరించలేదు.

ఒంటరి జీవిత సామ్రాజ్యానికి ఆమె పట్టమహిషి.

అటువంటి భానుమతి ఎవరి ప్రమేయంతోనూ ఏకీభవించడంగానీ, ఎదుర్కోవడం గానీ జరగలేదు.

ఇప్పుడు మాత్రం ఆమె తన మనసులో చెలరేగుతున్న దుమారాన్ని చిరునవ్వు మేలి ముసుగులో దాచేస్తోంది.

'మీరు సైంటిస్ట్ కదండీ'.

'నీకెలా తెలుసు...' అని సరిదిద్దుకుంది 'మీకెలా తెలుసూ'

'నువ్వు అనచ్చు మేడం నన్ను. నేను చిన్నవాడిని కదా. మీ ఫోటోలు అప్పుడప్పుడు పత్రికల్లో చూస్తుండే వాడిని. ఎక్కడ చూశానా? అనుకున్నాను. ఇప్పటికి గుర్తుపట్టాను.

ఆమె మనసు ఓసారి త్ళుళ్ళిపడి అంతలోనే చివుక్కుమంది. అతను ప్రత్యేకించి 'చిన్నవాడి'ని అని నొక్కి చెప్పడం ఆమెకి ఎందుకో బాధగా అనిపించింది.

ఆటో ఇంటిముందు ఆగగానే ఆమె అతనికి డబ్బు ఇవ్వబోయింది. వివేక్ చొరవగా ఆమె చేతిని పక్కకి జరిపి తనే ఇచ్చాడు.

ఆ చేయి తగలగానే ఆమె వూపిరి ఆగిపోయినట్లయింది. యీ నలభై ఏళ్ళ

జీవితంలోనూ ఏ మగవాడూ తన చేతిని అందుకోలేదు.

ఇంత దగ్గరగా, చనువుగా తీసేయలేదు.

కానీ— కానీ ఇప్పుడు యీ క్షణంలో అతను ఇలా జరిపాడోలేదో అర్థం కాని ఆనందం వుక్కిరి బిక్కిరి చేస్తూంటే.

'రండి' అంది.

అతను ఆమె వెనుకే లోపలికి అడుగుపెట్టాడు.

వెలిగిన లైటుకాంతిలో ఆ యిల్లు భూతలస్వర్గంలా కనిపించింది.

అతని కళ్ళముందు అవ్యక్తమైన ఆనందంతో నవ్వుతూ తనని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్న ఆమె విగ్రహం దేవతా శిల్పంలా కనిపిస్తోంది.

మహాశిల్పి తన నైపుణ్యంతో నిర్మించిన భవంతిలా వుంది ఆమె ఇల్లు. గేరేజ్‌లో కారువున్నా ఈమె ఆటోలోనే రావడం అతనికి ఓ క్షణం వింతగా అనిపించింది.

'మేధావుల్లో కొంచెం వెర్రితనం కూడా వుంటుంది' అనుకున్నాడు.

'మంచినీళ్ళు కావాలా?' ఆమె అడిగింది

అతను నవ్వి 'ఒద్దు' అన్నాడు. సోఫాలో కూర్చుంటూ.

'ఒక్క నిమిషం' అని ఆమె పక్క గదిలోకి వెళ్ళింది.

ఆ గదిలో నిలువుటద్దం ముందు నిలుచుని తనని తాను చూసుకుంది. అద్దం అబద్ధం ఆడితే ఇంత బాగుండును అను కోకుండా వుండలేకపోయింది.

చెంపల పక్కన తెల్లని వెంట్రుకలు వెండి తీగల్లా మెరుస్తున్నాయి. డ్రెసింగ్ టేబిల్ మీద వున్న కాటుకతో వాటి మీద అలా దిద్ది నలుపురంగుకి మార్చి మరోసారి చూసుకుంది.

అందమైన మొహమే కానీ పాతికో ఇరవైయ్యో ఏళ్ళు వెనక్కి జరిగి వుంటే ఇంకా బాగుండేది.



## వృత్తి

తారశ్రీని అడిగాడు విలేకరి—

"తార కాకముందు మీరేం చేస్తుండేవారు?"

తారశ్రీ బిడియంగా తల దించుకుంది తప్పితే ఏమీ మాట్లాడలేదు.

అప్పుడు విలేకరి అన్నాడు మళ్ళీ "ఫర్వాలేదు చెప్పండమ్మా ఇప్పుడు మీకు బోలెడంత ధనమూ, పేరు ప్రఖ్యాతులు వున్నాయి కాబట్టి పాత వృత్తిని గురించి చెప్పినా పోలీసులు మిమ్మల్నేం చేయరులే!"

—ఎం.రాధాకిషన్ (సికింద్రాబాద్)

కానీ అలా జరగడంలేదు.

నిమిషాలు గడుస్తూ కాలం రేసుగుర్రం లా పరిగెడుతోంది.

ఆమె అక్కపెళ్ళి చేసుకుని రాష్ట్రం దాటి వెళ్ళిపోయింది. ఇరవై ఏళ్ళుగా తనీ వూళ్ళో వుంటూ అప్పుడప్పుడు అక్కదగ్గరికి వెళ్ళివస్తోంది.

అక్క పెళ్ళి చేసుకున్నప్పుడు ఆర్భాటం ఏమీ జరగలేదు. ఎంత సైంటిస్ట్ అయినా స్త్రీ పురుషుల మధ్య పెనవేసుకునే పవిత్ర బంధం ఎలా వుంటుందో ఆమె ఇప్పటివరకూ ఆలోచించను కూడాలేదు.

ఈ చల్లని రాత్రి ఆ కుర్రాడి సాంగత్యంలో వయసూ హోదా, పరువూ, ప్రతిష్ఠా అన్నీ మరిచిపోతోంది.

అవసరం అనివార్యంలా అనిపిస్తూంటే రాజీపడాలని ప్రయత్నం చేస్తోంది.

బీరువా తెరిచి మల్లెపూవులాంటి తెల్లని చీర కట్టుకుంది. మొహానికి పౌడరు అద్దుకుని కుంకుమ దిద్దుకుంది. ఆ తరువాత వంటింట్లోకి వెళ్ళి వేడివేడి 'టీ' తయారు చేసి రెండు కప్పుల్లో తీసుకువచ్చి అతనికి ఇచ్చింది.

గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టింది. గూరాఖ శబ్దం చేస్తున్న కర్ర చప్పుడు దూరంగా వినిపిస్తోంది.

'ఇంట్లో ఎవరూ లేరా' వివేక్ టీ త్రాగడం పూర్తి చేస్తూ అన్నాడు.

ఆమె మనోహరంగా నవ్వింది.

'ఎవరూ లేరు. నేను ఒంటరిదాన్ని'

'నువ్వేం చేస్తున్నావని నన్ను అడగలేదేం?!

'నువ్వే చెబుతావని'.

'ఇంజనీరింగ్ పాసయ్యాక ప్రైవేట్‌గా ఓ ఇండస్ట్రీ ఓపెన్ చేశాను! నేనూ మా నాన్నగారూ దాన్ని చూసుకుంటూంటాం!'

'మీ నాన్నగారు కూడా ఇంజనీరేనా'.

'కాదు. చార్టెడ్ అకౌంటెంట్'.

'అలాగా' అంది.

అతను కాసేపు కూర్చుని 'నేను వెళ్ళిరానా?' అని అడిగాడు.

ఆమె తలూపింది అయిష్టంగానే.

అతను గేటు తలుపు తెరుచుకుని రోడ్‌మీదకి వచ్చేశాడు.

ఆ సందు మలుపు తిరగనే లేదు. మైకులో పోలీసులు అనౌన్స్ చేస్తున్నారు! అందరూ ఇళ్ళల్లోకి వెళ్ళిపోండి. ఎవరూ బయటికి రావద్దు. జంటనగరాల్లో అలజడుల దృష్ట్యా కర్ఫ్యూ విధించడం జరిగింది'.

అతను ముందుకు వేయబోయిన అడుగు వెనక్కి వేశాడు. పరుగులాంటి నడకతో ఆమె ఇంట్లోకి వచ్చేశాడు.

'ఏమైందీ?' ఖంగారుగా అడిగింది భామమతి.

'కర్ఫ్యూ' అతను టెన్షన్‌వల్ల నెమ్మదిగా చెప్పాడు.

ఆమె గేటుకి తాళం పెట్టి వచ్చింది.

వీధి తలుపువేసి ముందు గది తలుపు కూడా చేరేసింది.

అతను సోఫాలో చతికిలబడ్డాడు! ఇప్పుడెలా? అనుకున్నాడు. అది విని భామమతి అతని వైపు తిరిగింది. పోనీ మీ ఇంటికి ఫోన్ చేస్తారా!'

'అమ్మో... నాన్నగారికి స్నేహాలంటే గిట్టవు. నేను ఎక్కడున్నావని చెప్పను!

'మా ఇంట్లో వున్నట్లు చెప్పండి'

'ఒద్దులెండి'

'రేపు ప్రొద్దున వెళ్ళినప్పుడు ఏం చెబుతారు?'

'ఏ హోటల్లోనో వున్నట్లు చెప్పాలి. తప్పదు. ఆయనకి నామీద చాలా నమ్మకం'

అతను చలికి రెండు కాళ్ళూ పైకి పెట్టుకున్నాడు.

భోజనం చేస్తారా?'

'మీరు మరీ ఇబ్బంది పెట్టేస్తున్నారు. ఇప్పటివరకూ ఎగ్జిబిషన్‌లో పీకలదాకా తిన్నాను. మీరు నన్ను ఏక వచనంతో పిలవచ్చు...

మొహం మీద కొట్టినట్లయింది భానుమతికి.

అతను తనకన్నా బాగా చిన్నవాడే! అయితేనేం తన మనసు అతని సమక్షంలో వెర్రి ఆనందాన్ని పొందుతోంది. ఈ కొద్ది గంటల పరిచయంలోనూ తను వశం తప్పింది. అతన్ని తన హృదయ సామ్రాజ్యానికి సామ్రాట్టుని చేయాలనుకుంటోంది. తన మనసు లబ్ డబ్ అనడం మానేసి భాగస్వామికోసం వెంపర్లాడుతోంది.

తన కళ్ళకి అతను తన లైఫ్ పార్ట్నర్. అందుకే ఈ చివరి క్షణంలో అనుకోని అవాంతరాన్ని ఏర్పాటుచేశాడు ఆ దేవుడు.

'ఛ!' ఆమె అంతరాత్మ క్షణం తలెత్తింది


వెంటనే ఆమె దాని పీకనొక్కేసింది.

అతనికి దుప్పటి ఇచ్చి తన గదిలోకి వెడుతూ 'గుడ్‌నైట్' అంది.

ఆ రాత్రి ఆమె కంటికి నిద్ర దూరం అయిపోయింది.

హాల్లో నిద్రపోతున్న అతన్ని చూడాలనే కోరికని చంపుకోలేక పోయింది. నెమ్మదిగా బయటికివచ్చింది. అతను గాఢంగా నిద్రపోతున్నాడు.

అతని మొహంమీద వెంట్రుకలు అల్లరిగా నాట్యం చేస్తున్నాయి.



## ఫ్రెష్ ఆనియన్

ఉల్లిచేసిన మేలు తల్లి కూడా చేయదనేది ఓ నానుడి! మేలు సంగతి మర్చిపోయినా ఆహారపదార్థాలకు ఉల్లిపాయ అందించే రుచి అమోఘం! అయితే... వండిన తర్వాత ఉల్లిపాయలు దానివాసనను, ఆకారాన్నీ కోల్పోతూ ఉంటాయి. ఇకనుంచి మీరు ఉల్లిపాయ ముక్కల్ని నూనెలో వేయించే ముందు వాటిని పాలలో ఒకసారి ముంచి తియ్యండి! అప్పుడు ఉల్లిపాయ ముక్కల ఆకారం, రుచీ భద్రంగా ఉంటాయి.

—జూపిటర్

అసంకల్పిత ప్రతీకారచర్యలా ఆమె అతన్ని చేరుకుని అతని చెంపలమీద గాఢంగా ముద్దు పెట్టుకుంది.

అతను వులిక్కిపడి లేచాడు.

ఆమె కొంచెం కూడా కదల్లేదు.

అతని మత్తు వదిలిపోయింది.

'తెల్లారి పోయిందామ్మా' అని అడిగాడు.

ఆమె నిర్ఘాంతపోతూ అతన్నే చూస్తోంది

'నేను ఇంక వెళ్ళాలమ్మా'.

'అయ్యో 'కర్ఫ్యూ' అంది అప్రయత్నంగా.

'కర్ఫ్యూ భయం నాకు లేదమ్మా. రాత్రంటూరా? అప్పటి పరిస్థితి వేరు' అని అతను తలుపు తీసుకుని బయటికి వచ్చాడు.

'కాఫీ త్రాగి వెళ్ళు వివేక్, 'ఆమె కూడదీసుకుంటున్నట్లు' అడిగింది.

అతను తల తిప్పి సమాధానం చెప్పాడు! 'థాంక్స్ మ్మా! ఇంకా వుంటే ప్రమాదంలో చిక్కుకుంటానేమో! అన్నాడు.

అతన్ని ఆపలేదామె.

ఆమె హిస్టీరిక్‌గా ఏడుస్తూంటే అతనికి వినిపిస్తోంది.

అందం ఆనందించడానికే, జీవితం అనుభవించడానికే తప్ప అందం అనుభవించడానికి కాదమ్మా.

నీ అందంలో కరిగిపోవాలన్నంత ఆకర్షణ వుంది.

కానీ నైతికంగా మన మధ్య వున్న దూరం నిన్నా దృష్టితో చూడనీయలేదమ్మా

నిన్ను నేను రెచ్చగొట్టలేదమ్మా.

నువ్వే నీ గుండె తలుపులు తెరిచావు.

గుండె గుళ్ళో ప్రవేశం పొందే అర్హత నాకు లేదమ్మా. నేను వట్టి పూజారినే తప్ప దేవుడిని కాను.

నీ దేవుడు నీకు కనిపించాలనే నేను నిరీక్షిస్తున్నాను. ఏడవకమ్మా ఏడవకు... అనుకుంటున్నాడు. అతను సార్థక నామధేయుడు.

వివేక్ పసి హృదయాన్ని భానుమతి తప్పుగా అర్థంచేసుకుంది మరి.

*